ChimataMusic.com

# ఒక బృందావనం.. సోయగం..

**ఒక బృందావనం.. సోయగం..**

**చిత్రం: ఘర్షణ (1988)**

**పాడినవారు: వాణి జయరాం**

**గీతరచయిత: ??**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఒక బృందావనం.. సోయగం..

ఎద కోలాహలం.. క్షణక్షణం..

ఒకే స్వరం.. సాగేను తీయగా..

ఒకే సుఖం.. విరిసేను హాయిగా..

ఒక బృందావనం.. సోయగం..

**చరణం 1:**

నే సందెవేళ జాబిలి..

నా గీతమాల ఆమని..

నా పలుకు తేనె కవితలే..

నా కులుకు చిలక పలుకులే..

నె  కన్న కలలమేడ నందనం..

నాలోని వయసు ముగ్ధ మోహనం..

ఒకే స్వరం.. సాగేను తీయగా..

ఒకే సుఖం.. విరిసేను హాయిగా..

ఒక బృందావనం.. సోయగం..

<u>చరణం 2:</u>

నే మనసుపడిన వెంటనే..

ఓ ఇంద్రధనుస్సు పొందునే..

ఈ వెండి మేఘమాలనే..

నా పట్టు పరుపు చేయనే..

నే సాగు బాట జాజిపూవులే..

నాకింక సాటి పోటి లేదులే..

ఒకే స్వరం.. సాగేను తీయగా..

ఒకే సుఖం.. విరిసేను హాయిగా..

ఒక బృందావనం.. సోయగం..

ఒకే స్వరం.. సాగేను తీయగా..

ఒకే సుఖం.. విరిసేను హాయిగా..

ఒక బృందావనం.. సోయగం..